# విద్య ద్వారానే వికాసం

## సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క



**మధిర, డిసెంబర్10, కెరటం న్యూస్**

విద్య ద్వారానే సమాజం వికసిస్తుందని మధిర శాసనసభ్యులు సిఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అని, రేపటి పౌరులే భావి భారత నిర్మాతలన్నారు. శనివారం ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ దినోత్సవం సందర్భంగా మధిర టీవీఎం పాఠశాలలో నియోజకవర్గస్థాయిలో ఏర్పాటు చేసిన క్రీడలను రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క ముఖ్యఅతిథిగా హాజరై ప్రారం భించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ రూపొందించిన రాజ్యాంగంలో బాల బాలికలను స్వేచ్ఛను కాపాడే విధంగా అనేక హక్కులు పొందుప రిచామన్నారు. స్వాతంత్రానికి పూర్వం ఉన్నటువంటి సతీసహ గమనం, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ ను నిర్మూలించి నిర్బంధ ఉచిత విద్యను తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ కు ఉందన్నారు. సమాజంలో నెలకొన్న సాంఘిక దురాచారాలను కాంగ్రెస్ రూపుమాపిం దన్నారు. భారత ప్రభుత్వ చట్టంలో పొందు పరిచిన హక్కుల ద్వారా బాలబాలికలు తమ బాల్యాన్ని సంతోషంగా గడుపుతున్నారని వివరించారు. విద్య ద్వారా వికాసాన్ని పొందే విధంగా రూపొందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ మురళి, మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా, జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వర్లు, కర్నాటి రామారావు, సైదలిపురం సర్పంచ్ చిట్టిబాబు, మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, మాగంటి జంపయ్యా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## నేడు జిల్లాలో

# ఎంపీ నామ పర్యటన



**ఖమ్మం బ్యూరో, డిసెంబర్10, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటిస్తారని ఎంపీ క్యాంప్ కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం రఘునాధపాలెం మండలం, ఖమ్మం నగరంలోని పలు డివిజన్లలో పర్యటించి, కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం వైరా నియోజక వర్గంలోని వైరా మండలం కొండకొడిమ , తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే రాములు నాయక్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలసి పర్యటించి,పలు కుటుంబాలను పరామర్శిస్తారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఎంపీ పర్యటన ను విజయవంతం చేయాలని ఎంపీ క్యాంప్ కార్యాలయం కోరింది.

## ఎంపీ నామ పై

# సీఎం కేసీఆర్ పొగడ్తల జల్లు

**హైదరాబాద్, బ్యూరో, డిసెంబర్10, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ నిండు సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ ఎంపీ నామ నాగేశ్వరరావు ను పొగడ్తలతో ముంచెత్తారు. నీళ్ల విషయంలో చెన్నై నగర వాసులు పడుతున్న ఇబ్బందులను ఊటంకిస్తూ వాటర్ బిల్లుపై ఎంపీ నామ ఎంతో అద్భుతంగా మాట్లాడారని, ఆయన మాట్లాడుతున్నప్పుడు యావత్ పార్లమెంట్ సభ్యులంతా నామ వైపే చూడడం ఆశ్చర్య మేసిందని కేసీఆర్ అన్నారు. ఎంతో అద్భుతమైన చెన్నై నగర వాసులు నీళ్ల కోసం పడుతున్న ఇబ్బందులను, వాటర్ సమస్యను నామ ఎంతో చక్కగా పార్లమెంట్ లో ప్రస్తావించి మాట్లాడారని కేసీఆర్ అభినందించారు. చెన్నై నీటి సమస్యపై తీసిన సినిమా కూడా సూపర్ హిట్ అయిందని, దీనిని బట్టి వాటర్ కు ఎంత విలువుందో అందరికీ అర్థమైందన్నారు.అందుకే తెలంగాణా ప్రభుత్వం ఇంటింటికి నల్లా ఏర్పాటు చేసి, దేశానికి ఆదర్శంగా మిషన్ భగీరథ పథకాన్ని అమలు చేస్తున్నామని కేసీఆర్ స్పష్టం చేశారు.

## శ్రీబాలాజీ ఎస్టేట్స్ అధినేత కుమార్తె లోహిత కు

# టీఆర్ఎస్ నేతల ఆశీర్వాదం




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ నందు శ్రీ బాలాజీ ఎస్టేట్స్, కన్స్ట్రక్షన్స్ వారి 9 వ వార్షిక మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్. అనంతరం శ్రీ బాలాజీ స్టేట్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వత్సవాయి రవి కుమార్తె లోహిత జన్మదిన వేడుకకు హాజరై ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కూరాకుల వల్లరాజు, కమర్తపు మురళి, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి ప్రసాద్, మంత్రి పి.ఎ చిరుమామిళ్ల రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**7 వ డివిజన్‌లో ..**

ఖమ్మం నగరంలోని 7 వ డివిజన్ టేకులపల్లి బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిలకల వెంకట నరసయ్య గారి కుమారుడి నిశ్చితార్థ వేడుకకు హాజరై నవ దంపతులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కూరాకుల వల్ల రాజు,బి ఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి ప్రసాద్,మంత్రి పి.ఏ చిరుమామిళ్ల రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




